# ఒకే పార్టీ... ఒకే సిద్ధాంతం





5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం ,15, జులై 2024
6 పేజీలు

# రేషన్ బియ్యం నల్ల బజార్లో విక్రయిస్తున్నారా..?

- వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిందే..
- రేషన్ బియ్యంతో రక్తహీనతను అధిగమించొచ్చు: ఎన్ఐఎన్




శంకరపట్నం, జులై 14 (ప్రజా జ్యోతి) రేషన్ బియాన్ని నల్లబజారులో విక్రయిస్తున్నారా...? అయితే డబ్బు ఖర్చు చేయకుండా వచ్చిన పోషకాలను కోల్పోయినట్టే. కిలోకి రూ.10 కోసం ఆ బియ్యాన్ని విక్రయిస్తే.. తర్వాత ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జాతీయ పోషకాహార సంస్థ ఇదే విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది. అవగాహన లేక కొందరు లబ్ధిదారులు ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యాన్ని నల్లబజారులో విక్రయిస్తున్నారు. దీంతో 'ఆహార భద్రత నుంచి పోషకాహార భద్రత' కల్పించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. పౌరసరఫరాల శాఖ గతేడాది ఏప్రిల్ నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ ప్రతినెలా లక్షల కార్డుదారులకు పంపిణీ చేస్తోంది. అయితే ఇందులో ప్రతినెలా 10 నుంచి 15శాతం పేదల బియ్యం పక్కదారి పడుతోంది. దీనిని నియంత్రించేందుకు సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ) చేపట్టినట్టు అధికారులు వెల్లడించారు.

# ప్రజా ఆకాంక్షల నేరవేర్చుందుకే రామగుండం రచ్చబండ

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి) రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకే రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోనీ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ మహిళకు రూ.2500లు ,రైతు భరోసా రూ.15000 వేలు,వృద్దులకు రూ.4 వేలు వికలాంగులకు రూ.6 వేలకు పెంపు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తదతర హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

3లో..



# రేషన్ బియ్యం నల్ల బజార్లో విక్రయిస్తున్నారా?

**అపోహలు వద్దు...** చిన్నారులు, యుక్తవయస్కులు, గర్భిణుల్లో వరుసగా 67శాతం, 57 శాతం, 52శాతం రక్తహీనత ఉన్నట్టు జాతీయ కుటుంబ సర్వే నివేదిక తెలపగా.. ఫోర్టిఫైడ్ బియ్యంతో ఈ సమస్యను అధిగమించొచ్చని ఎన్ఐఎన్ తెలిపింది. ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత నేతృత్వంలో శాస్త్రవేత్తల బృందం ఈ మేరకు ఒక శ్వేతపత్రాన్ని ఇటీవల విడుదల చేసింది. మహిళలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పురుషులు తీసుకునే మొత్తం ఆహారంలో ఐరన్ వరుసగా 13 మిల్లీగ్రాములు, 13.23 మిల్లీగ్రాములు, 14.35 మిల్లీగ్రాములు, 15.19 మిల్లీగ్రాములు గ్రహిస్తున్నట్టు తేల్చింది.

**ఆహారం.. బలవర్ధకం...** పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు కలిపి ఆహారాన్ని బలవర్ధకం చేయడాన్నే ఫోర్టిఫైడ్గా పరిగణిస్తారు. బియ్యాన్ని పిండిగా మార్చి.. దానికి ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలు కలిపి.. ఆ పిండిని బియ్యం రూపంలో కెర్నెల్స్ గా మార్చుతారు. ప్రతి 99 కిలోల బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ బియ్యం కెన్నెల్స్ కలుపుతారు. సంచులో నింపి సనత్నగర్లోని ఎఫ్సీఐలో భద్రపరిచి.. రేషన్ దుకాణాలకు తరలిస్తున్నారు.

**పోషకాలు ఎంతమేర కలుపుతారంటే..** 28 నుంచి 42.5 మిల్లీగ్రాముల వరకు ఐరన్ (ఫెర్రిక్ పైరోపాస్పేట్) కలుపుతారు. లేదా దీనికి బదులు సోడియం ఐరన్ 14 నుంచి 25.25 మి.గ్రాములుకలుపుతారు.

75 నుంచి 125 మి.గ్రా వరకు ఫోలిక్ యాసిడ్ కలుపుతారు. దీంతోపాటు విటమిన్ బి12 కోసం హైడ్రాక్సైకోబాలమైనన్ను ఇంతే



మొత్తంలో కలుపుతారు. అదనంగా జింక్, విటమిన్ ఏ, థయమిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బి6 పోషకాలు కలుపుతారు.

ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య ఉండదు. చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందుకోసమే వీటిని హాస్టళ్లు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకాల్లో పంపిణీ చేస్తున్నారు.

# నిధులు తెచ్చే బాధ్యత నాది

**కరీంనగర్ ను అద్దంలా తీర్చిదిద్దుతా**
**అద్భుతమైన ప్రణాళిక రూపొందించండి**
**అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా...**
**కరీంనగర్ అభివృద్ధిపై మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగులతోనూ కలిసి చర్చిస్తా**
**స్మార్ట్ సిటీ కింద మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేయిస్తా**
**జన్మభూమిని కరీంనగర్ గడ్డ రుణం తీర్చుకుంటా**
**అందరం కలిసి కరీంనగర్ అభివృద్ధి కోసం పనిచేద్దాం**
**గొడవలు మాని రాబోయే జనరల్ బాడీలో అద్భుతమైన ప్రణాళికను రూపొందించండి**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**
**బండి సంజయ్ కు మేయర్ సహా కరీంనగర్ కార్పొరేటర్ల వినతి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

స్మార్ట్ సిటీ మిషన్ పొడిగింపు సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపే కార్పొరేటర్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సన్మానించారు. మాజీ డిప్యూటీ మేయర్లు గుగ్గిళ్ల రమేశ్, అబ్బాస్ షమీ సహా 30 మందికిపైగా కార్పొరేటర్లు హాజరై బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తో తమకున్న అనుబంధాన్ని పలువురు కార్పొరేటర్లు గుర్తు చేసుకున్నారు. కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన నేపథ్యంలో బండి సంజయ్ పడిన కష్టాలను, చేసిన పోరాటాలను ప్రస్తావించారు. తమతో కలిసి కార్పొరేటర్ గా పనిచేసిన సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగడం గర్వకారణమన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ గడువును కేంద్రం పొడిగించినందుకు కార్పొరేటర్లంతా బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంతో మాట్లాడి కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్.. 'కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాది.' అని హామీ ఇచ్చారు. జన్మనిచ్చి నన్ను ఇంత వాడిని చేసిన కరీంనగర్ ను అద్భుతంగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకునేందుకు కసితో పనచేస్తున్నట్లు చెప్పారు... ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ. ఇలాంటి సందర్భం వస్తుందని, అందరూ కలిసి సన్మానిస్తారని నేను ఊహించలేదు. ఇదే కార్పొరేషన్ లో నేను రెండుసార్లు కార్పొరేటర్ గా పనిచేసిన నన్ను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉంది. కార్పొరేటర్ గా ఎన్నిక కావడం మామూలు విషయం. సమస్యలపై అవగాహన తెచ్చుకుని పరిష్కరించాలంటే కిందిస్థాయి నుండి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వాళ్లకే సాధ్యం. ఇక్కడున్న కార్పొరేటర్లలో భవిష్యత్తులో ఎంపీ, కేంద్ర మంత్రి కావొచ్చు. ఈరోజు దేశమంతా చర్చ జరుగుతోంది. మామూలు కార్పొరేటర్ నుండి కేంద్ర మంత్రి కాగాలరని చర్చ జరుగుతోంది. గతంలో కార్పొరేటర్లందరం కలిసి ఉండేవాళ్లం. రాజకీయాలకు అతీతంగా మాట్లాడుకునే వాళ్లం. కానీ గత కొంత కాలంగా కార్పొరేటర్ల మధ్య గ్యాప్ వచ్చింది. ఇకపై గొడవల్లేకుండా కలిసి పనిచేయాలని కోరుతున్నా. ఈ సందర్భగా కార్పొరేటర్ గా ఉన్నప్పటి అనుభవాలను నేను గుర్తుచేసుకున్నానని అన్నారు. ఇప్పటి వరకు కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం పూర్తి స్తాయిలో సహకరించింది. ఇకపై ఎక్కువ నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తా. ఎందుకంటే గతంలో నన్ను కేంద్రంలో గుర్తుపట్టేవాళ్లు కారు. రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి దిగిపోయాక దేశవ్యాప్తంగా ప్రముఖులు, కేంద్ర మంత్రులు గుర్తు పడుతూ చాలా పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని చెబుతున్నారన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం, కార్పొరేటర్ల సహకారంతో నా మార్క్ ఏందో చూపిస్తా. కార్పొరేషన్ ను వదిలే ప్రసక్తే లేదు. అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. పేరు కోసం పనిచేయడం లేదు. నాకు జన్మనిచ్చిన ఈ గడ్డ కోసం కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. గతంలో అమ్రుత్ 1 కింద 132 కోట్లు వచ్చాయి. అందులో కేంద్రం వాటా రూ.66 కోట్లు. ఆ నిధులవల్లనే నిరంతరం నీళ్లు ఇవ్వగలుగుతున్నాం. ఈ మధ్య అమ్రుత్ 2 కింద మరో 147 కోట్లు మంజూరైతే. కేంద్రం తన వాటా కింద 73.5 కోట్లను ఇప్పటికే విడుదల చేసింది అని తెలిపారు.స్మార్ట్ సిటీ మిషన్ కింద మొత్తం 934 కోట్లు మంజూరైతే.... అందులో 765 కోట్లు ఇప్పటికే వచ్చాయి. ఇంకా 176 కోట్లు రావాల్సి ఉంది. అందులో స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద 100 కోట్లదాకా రావాలి. కేంద్రం నుండి 70 కోట్లు వస్తాయి. కేంద్రం నుండి ఆ నిధులు తీసుకొచ్చే నా బాధ్యత అన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించండి. వాటి అమలుకోసం నిధులు తీసుకొస్తా, అయితే మీరు ఒక్కటి గుర్తుంచుకోవాలి. కేంద్రం నేరుగా నిధులివ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన, వాటా ఉంటేనే కేంద్రం నిధులు ఇవ్వగలుగుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నేరుగా కేంద్రం నిధులిచ్చే అవకాశమే ఉంటే కరీంనగర్ ను అద్దంలా తీర్చిదిద్దేవాడినని తెలిపారు.మీకు ఇంకో 7 నెలల పదవీ కాలం ఉంది. కష్టపడి పనిచేయండి. మళ్లీ అందరూ గెలవాలని కోరుకుంటున్నా. ఎన్నికలప్పుడు మాత్రం నా పార్టీ(నవ్వుతూ) గెలవాలనుకుని పనిచేస్తా. కోపాన్ని వీడండి. గొడవలకు తావివ్వకుండా కలిసి పనిచేయండి. మీరు నవ్వుతూ అందరితో ఐక్యంగా ఉంటూ పనిచేయండి. కసురుకుంటే మంచి ఫలితం రాదు.. తప్పకుండా కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి క్రుషి చేయండి. నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. మేయర్ నన్ను ఇటీవల కలిసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం అద్భుతమైన ప్రణాళికను మా ముందుంచారు. వాటి అమలు కోసం క్రుషి చేస్తా... బహుశా రాబోయే జనరల్ బాడీ చివరి సమావేశం కాదు.. పేరు కోసమో, మీడియా కోసమో కాకుండా ప్రజల కోసం చర్చించండి. ప్రణాళిక రూపొందించండి. ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేలా మాట్లాడండి. ఆ ప్రణాళిక అమలు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లను కలిసి చర్చిస్తా. నిధులు తీసుకొచ్చే బాధ్యత మాదేనని అన్నారు.



# సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

**ఎమ్మెల్యే డాక్టర్ . సంజయ్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :**



జగిత్యాల పట్టణ దేవి శ్రీ గార్డెన్స్ లో పట్టణానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ లో చేరడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి తో కలిసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. వివిధ ఆసుపత్రి లో చికిత్స తీసుకోని సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ద్వారా కొంత ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందని,జగిత్యాల ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటా అన్నారు. సేవా భావంతోనే రాజకీయాలలో కి వచ్చానని నాకు ఎల్లప్పుడూ అండగా ఉన్న జగిత్యాల ప్రజలకు,మిత్రులకు ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)**



సింగరేణి ఆర్ జీవన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది.రామగిరి మండలం సుందిళ్ళ లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.సుమారు 150 మంది గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారు.హెల్త్ ఆఫీసర్ డా. సుమన్ ఆధ్వర్యంలో బి.పి, షుగర్,టెంపరేచర్ ఇతర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో ప్రబలుతున్న వ్యాధులను దృష్టిలో పెట్టుకొని డెంగ్యు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్యంపై చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ సూచన మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో సుందిళ్ళ సర్పంచ్ దాసరి లక్ష్మి,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దాసరి రాయలింగు,వైద్యులు హెల్త్ ఆఫీసర్ డా. సుమన్, డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ నజ్మా బేగం,మెడికల్ స్టాఫ్ సుబ్రహ్మణ్యం,స్వాతి,బిందు, బిక్షపతి,ఐలయ్య పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు గంగమ్మ నీళ్ళతో అభిషేఖం

**ఎడపల్లి,జూలై 14(ప్రజా జ్యోతి) :**

ఎడపల్లి మండలం లోని అంబం (వై) గ్రామస్తులు గంగమ్మ గోదావరి నీళ్ల తీసుకువచ్చి డప్పు వాయిద్యాలతో,భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు గంగమ్మ నీళ్లతో అభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని,పాడి పంటలు పండాలని రైతులతో పాటు గ్రామస్తులు అందరూ ఆనందంగా ఉండాలని కోరుతూ గ్రామదేవతలకు గంగమ్మ నీళ్లతో జలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సిపిఐ పోరాటం

## అసంతృప్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి
## సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల జిల్లా లో అసంతృప్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని లేదంటే సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటానికి సారద్యం వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల పట్టణ శాఖ కార్యదర్శిల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పట్ల నాయకులు అధికారుల దృష్టికి అలాగే అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని పట్టణంలో డబల్ బెడ్రూంల నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు పట్టాలి ఇచ్చి ఎన్నికలకు ముందు ప్రజలను సంతోషపరిచి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే డబల్ బెడ్ రూమ్లను పూర్తి చేయాలని పట్టణంలో గాని నియోజకవర్గం లో గాని అసంతృప్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడానికి అధికార పార్టీలో చేరానని ప్రజలకు చెప్పిన ఎమ్మెల్యే తక్షణమే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రజలు పోరాటాలకు వెళ్లాల్సి వస్తుందని దానికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.పట్టణంలో పార్టీ బలోపేతంలో ప్రజాసంఘాల పాత్ర ముఖ్యమైందని ప్రజాసంఘాల పనిచేస్తున్న నాయకులు అలాగే




సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ సిద్ధాంతం పట్ల అవగాహనతో ముందుకు వెళ్లాలని నిరంతరం ఆర్థిక పోరాటాలతో పాటు సైద్ధాంతిక అవగాహన కల్పించుకొని శ్రామిక వర్గ అంతిమ లక్ష్యమైన వర్గ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలు శ్రామిక వర్గ ప్రయోజనాలకు ఆటంకం కల్పించిన దెబ్బతీసిన భారత కమ్యూనిస్టు పార్టీగా ఎట్టి పరిస్థితుల్లో సర్దుబాటు జరగదని పూర్తిస్థాయిలో శ్రామిక వర్గ పక్షాన నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని,శ్రామిక వర్గం కూడా ఈ విషయంలో ఎటువంటి అపోహలకు అనుమానాలకు తావులేదని గ్రహించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖల కార్యదర్శులు ప్రజా సంఘం నాయకులు , ఎండి ముక్రం, శ్రీ గాద దేవదాస్, కోరు కంటి శ్రీనివాస్, తోట రమేష్,సంషేర్, పద్మ, వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దు

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య

**సుల్తానాబాద్ జూలై 14 (ప్రజా జ్యోతి)**



ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేయద్దని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనుల మీద దాడుల ను, అత్యాచారాల ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఎంతో పోరాటం తర్వాత ఏర్పడ్డ ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని కొద్ది మంది తమస్వార్ధం కోసం వాడుకుంటూ బ్లాక్మెయిల్ కు పాల్పడుతు న్నారని అన్నారు. వారి వల్ల చట్టానికి ఉన్న గౌరవం పోతుందని స్వా ర్థ ప్రయోజనాల కోసం రాజకీయాల కక్ష కోసం ఇంత గొప్ప చట్టానికి ఉన్న విలువ తీయవద్దని తెలియజేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఆట విడుపు

**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)**



ప్రయాణికుల రద్దీ,టికెట్ జారీ చేయడం తదితర పనులతో నిత్యం బిజీగా ఉండే ఆర్టీసీ ఉద్యోగుల ఆటవిడుపు కోసం ఒకే లక్ష్యం అనే కార్యక్రమాన్ని యాజమాన్యం తలపెట్టింది. దీనిలో భాగంగా ఆదివారం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు వివిధ క్రీడలు నిర్వహించారు. రన్నింగ్ స్పూన్ ,అండ్ బాల్, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చర్ వంటి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం.నాగభూషణం మాట్లాడుతూ వివిధ సమస్యలతో నిత్యం సతమతమయ్యే ఉద్యోగుల ఆటవిడుపు కోసం వివిధ క్రీడలను నిర్వహించామని తెలిపారు.ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కే.గీత కృష్ణ,ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు పీకే .స్వామి,వి. ఇందిరా దేవి పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షల నేరవేర్చందుకే రామగుండం రచ్చబండ

## ఇచ్చిన హామీలను నెరవేర్చే లా ప్రభుత్వంపై పోరాటం
## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)**

రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకే రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోనీ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ మహిళకు రూ.2500లు ,రైతు భరోసా రూ.15000 వేలు,వృద్దులకు రూ.4 వేలు వికలాంగులకు రూ.6 వేలకు పెంపు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్ తదతర హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాకుల వేలం నిర్ణయాన్ని సింగరేణి పట్ల వారి విధానాన్ని ఎండగట్టడం తదితర తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు.ప్రజల సమస్యలు కోసం కొట్లాడింది బీ.ఆర్.ఎస్ పార్టీ అన్నారు. స్వరాష్ట్ర సాధన కొసం బీ.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తొలి సిఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వం అలుపెరగని పోరాటం సాగించి ఎన్నో కేసులు ఎదుర్కోని జైలు కు సైతం వెళ్లామని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలన లో నియోజకవర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురుచూసిన మెడికల్ కళాశాలలు తీసుకొచ్చామని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రామగుండంలో టిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం కృషి చేస్తామని, నాయకులు కార్యకర్తలు అందరు సైనికుల వలె పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు పి.టి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు,మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, కార్పోరేటర్లు కన్నూరి సతీశ్ కుమార్, కల్వచర్ల కృషి వేణీ,భూమయ్య, బాదె అంజలి,అడ్డాల గట్టయ్య, జనగామ కవిత సరోజీనీ, నాయకులు జె.వి.రాజు, పర్లపల్లి రవి, మాదాసు రామమూర్తి, జహిద్ పాషా, రాకం వేణు,మారుతి,కౌటం బాబు,సి హెచ్.మొగిలి, పిల్లి రమేష్, బోడ్డు రవీందర్,నూతి తిరుపతి,బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు ,చల్లా రవీందర్ రెడ్డి, నీరటి శ్రీనివాస్, కృష్ణ, జడ్సన్,కళావతి మద్దసాని సంధ్యా రెడ్డి,శ్యాం,చింటూ, కిరణ్ జీ పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

## న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్నజి

**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)**

డ్రైవర్లకు ఉరితాడులా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్టిపిసి జ్యోతి నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో మోటార్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) పెద్దపల్లి జిల్లా 3వ మహాసభ లు జరిగాయి.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు నరేష్ పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సిపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ రంగ కార్మికులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని,వీరికి ఎలాంటి రక్షణ భద్రత పరువైందని వాపోయారు.డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సు పథకం వల్ల ఆటోరంగం కార్మికులు దివాళ తీశారని ,ప్రభుత్వం నెలకు రూ.12000 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని,మోటర్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు,అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోయి అనేక ఇబ్బందులకు




గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులకోసం ఉద్యమించాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, సీసీకేఎస్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్,మోటార్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) జిల్లా నాయకులు బి.కొమరయ్య, ఎడ్ల రవికుమార్,తిరుపతి, ఏ. మురళి, బి.బుచ్చయ్య,పీ. మహేష్,కలిం,బాలకృష్ణ, ఫజల్,అర్ రాయమల్లు పాల్గొన్నారు.అనంతరం పెద్దపెల్లి జిల్లా మోటార్ వర్కర్ యూనియన్ (ఐఎఫ్టియు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కోరిన వరాలిచ్చే తల్లి పోచమ్మ

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :**

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లి పోచమ్మ తల్లి అని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం వాణి నగర్,శ్రీ లోక మాత పోచమ్మ తల్లి తారకరామ నగర్లో, గోవిందపల్లే వేంకటాద్రి నగర్ కాలని ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని,మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్ళు, కోలాట నృత్యాలు, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ గుర్రం రాము, దాసరి లావణ్య ప్రవీణ్, కొలగాని సత్యం ప్రేమలత, దేవేందర్ నాయక్, మహిళలు ,పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, వెంకటాద్రి నగర్ కాలని వాసులు, టీఆర్ నగర్ శ్రీ లోక మాత పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల ఆశయ సాధన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా అంబాల నరేష్

**సుల్తానాబాద్ జూలై 14 (ప్రజా జ్యోతి)**

బహుజనుల ఐక్యత కోసం సమస్యల పట్ల స్పందిసత్తా సంఘము యొక్క అభివృద్ధికి కృషి చేయాలని మాస్ మహనీయుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అన్నారు ఆదివారం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా అంబాల నరేష్ నియమిసత్తా ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా బొంకూరు కైలాసం మాట్లాడుతూ బహుజనుల ఐక్యత కొరకు పాటుపడుతూ సంఘము యొక్క అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు అనంతరం మాస్ మహనీయు సంఘం పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెరిక రాజేశం వడ్డేపల్లి ఎల్లేష్ తోపాటు సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.




## నిరుపేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల ప్రతినిధి : జూలై 14 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 15 మంది కి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,ఆపి,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ , కొత్త ప్రతాప్ ,కాశి రావు, సాగర్ రావు,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన ఆల్ బీసీ మైనారిటీ నాయకులు

- **హైదరాబాద్ అఫ్జల్ గంజ్ సెంట్రల్ లైబ్రరీలో ప్రమాణ స్వీకారం**

**జమ్మికుంట,జూలై14 (ప్రజా జ్యోతి ):**

హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని సెంట్రల్ లైబ్రరీలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన డాక్టర్ రియాజ్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్ బీసీ మైనారిటీ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ శుకురోద్దీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్,జాతీయ కోశాధికారి ఖజామియా, జాతీయ కార్యదర్శి మహమ్మద్ నసీరోద్దీన్ లు పాల్గొని చైర్మన్ గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీల అభివృద్ధికి, గ్రామస్థాయిలో లైబ్రరీలో ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు. దీనికి రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ సానుకూలంగా స్పందించారు.



## బావిలో శవమై తేలిన మహిళ మృతదేహాన్ని కాసర్లగడ్డ మహిళగా గుర్తించిన పోలీసులు

**ముత్తారం జూలై ,14 (ప్రజా జ్యోతి)**

కాసర్ల గడ్డ నుండి పారుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుర్రాల వాగు వద్ద దుంద్రు రవికుమార్ అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో ఈ నెల 8న గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైన విషయం విధితమే. ఈ మేరకు ఆ మృతదేహం కాసర్లగడ్డకు చెంది న పెరుక రాజేశ్వరీ (60)గా గుర్తించినట్లు మంథని సిఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. కుటుంబ సభ్యులు రాజేశ్వరీ కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బావిలో పడ్డ గుర్తు తెలియని మృతదేహం రాజేశ్వరీగా పోలీసులు గుర్తించారు. మృతిపై గల కారణాలను విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.



## గంజాయిని విక్రయదారున్ని పట్టుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్

**సుల్తానాబాద్ జూలై 14 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ లో సప్లై చేస్తూన్నా వ్యక్తి నుండి 271 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న సుల్తానాబాద్ పోలీసులు. వివరాల్లో వెళితే చంద్రపూర్ నుండి గంజాయి తీసుకువచ్చి వివిధ ప్రాంతాలలో సప్లై చేసే వ్యక్తిని ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా పూసాల రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తి స్కూటీని గమనించి విచారించగా స్కూటీలో గంజాయి లభించిందని పోలీసులు తెలిపారు . పంచాయతీ సెక్రటరీలు ప్రమోద్ కుమార్, పాపయ్య, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పంచరామ నిర్వహించి అతని విచారించగా నిందితుడు చంద్రపూర్ నుండి గంజాయి తీసుకువచ్చి సుల్తానాబాద్ లో సప్లై చేస్తున్నట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. నిందితుని దగ్గర రైల్వే టికెట్, బస్సు టికెట్, మొబైల్ ఫోన్, బైక్, 271 గ్రాముల గంజాయి లభించాయని తెలిపారు. ఈ తనిఖీలు ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ కచ్చు రవి జన్మదిన వేడుకలు

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

కరీంనగర్ నగరపాలక సంస్థ 38వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కరీంనగర్ వాలిబాల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉదయం వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జన్మదిన వేడుకలు గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు రవీందర్ ,వాలీబాల్ అధ్యక్షుడు గిరిధర్, సాగర్, మహేష్ ,శీను ,మాణిక్యం వంశీ సంపత్ రావు, ప్రవీణ్, హరీష్, వాకర్స్ మరియు వాలీబాల్ ప్లేయర్స్ పాల్గొన్నారు.




## బోనాల మహోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ జూలై 14 (ప్రజా జ్యోతి)**



ఆషాడ మాసంలో అంగరంగ వైభవంగా అద్భుతంగా నిర్వహిస్తున్న బోనాల పండుగలో భాగంగా ఆదివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. రవీందర్**

**ముత్తారం,జులై ,14(ప్రజా జ్యోతి)**



మండలంలో స్పెషల్ శానిటేషన్ లో భాగంగా ఆదివారం డిఆర్డిఓ ఆర్ రవీందర్ ముత్తారం మండలంలోని సర్వారం,పోతారం,దర్యాపూర్ గ్రామాలల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన చేయాలని తెలిపారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలను సందర్శించి ఇంటింటి ఫీవర్ సర్వేలో పాల్గొని గ్రామ పంచాయితీ సిబ్బంది కి సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపిఓ వేణు మాధవ్,పంచాయితీ సెక్రటరీలు, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఐమాస్ లైట్ల ఏర్పాటు

**ముస్తాబాద్ జూలై 14(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో స్థానిక మాజీ ఎంపీటీసీ దుబ్బాక స్వేచ్ఛ రాజు ఎంపీటీసీ నిధుల నుండి లక్ష రూపాయల విలువ గల ఐమాస్ లైట్ ను మంజూరు చేపించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజాన్ నరేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,మాజీ 11వ వార్డు సభ్యులు బట్టు నర్సింలు,నల్ల బుచ్చయ్య,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను, మద్దికుంట రాజయ్య,జంగం త్రినేత్రం, పల్లాటి రాజం తదితరులు పాల్గొన్నారు.



# ఒకే పార్టీ... ఒకే సిద్ధాంతం

మొదటి పేజీ తరువాయి





## ధర్మరక్షణే ధ్యేయం... పేదల అభ్యున్నతే నా లక్ష్యం... వందేళ్లు బతకాలని లేదు... బతికినన్నాళ్లు ప్రజల కోసం చావడానికైనా సిద్ధం
## ఇది నాకు పునర్జన్మ... సార్ధకం చేసుకునే విధంగా పనిచేస్తా. కరీంనగర్ గుండెల్లో నిలిచిపోయేలా పనిచేస్తా
## నేను ఎక్కడున్నా.... మీ బిడ్డనే
### కరీంనగర్ కాపువాడలో మున్నూరుకాపుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

తాను బతికినన్నాళ్లు ఒకే పార్టీ... ఒకే సిద్ధాంతంతో పనిచేస్తూ ధర్మ రక్షణే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని, అందుకోసం ఎందాకైనా పోరాడతానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండ సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. గతంలో గుండెపోటు రావడంతో ఎన్ని షాక్ లు ఇచ్చినా స్పృహ రాకపోవడంతో తాను చనిపోయానని డాక్టర్లు చెప్పినా మహాశక్తి అమ్మవారి దయవల్ల బతికానన్నారు. తనకు లభించిన ఈ పునర్జన్మను ప్రజలకే అంకితం చేశానని చెప్పారు. కేంద్ర హెూంమంత్రి పదవిని బాధ్యతగా భావిస్తున్నానని, కరీంనగర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పనులు చేస్తానని ప్రకటించారు. కేంద్ర హెూంమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత కరీంనగర్ లో తాను పుట్టి పెరిగిన కాపువాడకు తొలిసారి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మున్నూరుకాపులు ఘన స్వాగతం పలికారు. కాపువాడలోని ప్రతి గడప వద్ద ప్రజలు బండి సంజయ్ కు పూలతో స్వాగతం పలికారు. బాణా సంచా పేల్చి తమవద్దకు రావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తో కలిసి దాదాపు కిలోమీటర్ మేరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాపువాడలోని మున్నూరుకాపు కుటుంబాలన్నీ చందాలు వేసుకుని తొలిసారి తమవద్దకు వచ్చిన మంత్రి బండి సంజయ్ కు మున్నూరుకాపు సంఘం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గుగ్గిళ్ల రమేశ్, రాధాక్రిష్ణ, రామచంద్రం, రాజేశ్ తదితరులు హాజరై సంజయ్ కాపువాడలో గడిపిన క్షణాలను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఏకైక నాయకుడు బండి సంజయ్ అంటూ పేర్కొన్నారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.కేంద్ర మంత్రిగా ఉంటూ ఏదో ఒకటి సాధించి తీరుతా. కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా. నేను ఉన్నా లేకున్నా మంచి పనులు చేస్తా. వందేళ్లు బతకాలని కోరుకోవడం లేదు. బతికినన్నాళ్లు ధైర్యంగా, నిజాయితీగా ఉండి పోరాడతా. పనిచేస్తా. ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా పనిచేస్తానని ధైర్యంగా చెప్పారు. కాపువాడలో పుట్టిన బిడ్డను నేను. కాపువాడను నేను మరిస్తే... నన్ను నేను మోసం చేసుకున్నట్లే. ఇక్కడికి కేంద్ర మంత్రిగా రాలే. నా ఇంటికి వచ్చిన. రాజకీయ జీవితమిచ్చిన వాడ కాపువాడ. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా తొలిసారి ఇక్కడి నుండే పోటీ చేసి గెలిచనని అన్నారు. ఈ వాడలో రోజు ఉదయం 6 గంటలకే ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేవాడిని. ఆ తరువాత పేడ తెవడానికి వెళ్లేవాడిని. ఆ తరువాత స్కూల్ కు పోయేవాడిని. సాయంత్రం సమయంలో టైర్ ఆట, గోలీలాట ఆడుకునేవాడిని. ఈడ పుట్టిన కాబట్టే క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వచ్చింది. ఈ జంబల్ గడ్డ నా అడ్డా అని గుర్తు చేశారు.నేను ధర్మం కోసం పనిచేసేటోడిని. ధర్మం కోసం ప్రజల కోసం ఎంతదాకకా పోరాడేటోడిని. నాపై 109 కేసులు పెట్టిన భయపడలేదు. నన్ను క్రిమినల్ గా మార్చాలనుకుంటే... ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా నన్ను హెూం శాఖ సహాయ మంత్రిని చేశారు. నన్ను కనిపెంచిన కాపువాడలో మొన్నటి ఎన్నికల్లో అత్యధిక ఓట్లు నాకే వేశారు. ఈ గడ్డను నేను మరవను.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా 150 రోజులపాటు మండుటెండలో, చలిలో, వానలో 1600 కి.మీల దూరం పాదయాత్ర చేసానని అన్నారు. నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా, హేళన చేసినా, నా ఆఫీస్ పై దాడి చేసినా, అర్ధరాత్రి ఇంట్లోకి పోలీసులు చొరబడి నన్ను గుంజుకుపోయినా, అరెస్ట్ చేసినా, జైల్లో వేసినా నేను భయపడలే. జనం కోసం పోరాడిన. ఈ స్థాయిలో ఉన్నా. నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తే గుర్తింపు దానంతటే అదే వస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. అందరం కలిసిమెలిసి ఉండాలే తప్ప ఒకరినొకరు తిట్టుకుంటూ ఒకరి కాళ్లు ఒకరు గుంజుకోవడంవల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు... భాగ్యలక్ష్మి ఆలయం వద్ద నా భార్యను చంపుతామన్నారు. కొడుకులను కిడ్నాప్ చేస్తామన్నా నేను భయపడలేదన్నారు. నేను ధర్మం కోసం చావడానికైనా సిద్ధం. వెనుకాడ ప్రసక్తే లేదు. నేను ఏనాడూ ఎమ్మెల్యే, ఎంపీ కావాలనుకోలేదు. కార్పొరేటర్ గా పోటీ చేసిన. ఎమ్మెల్యేగా పోటీ చేసిన. ఎంపీగా గెలిచిన. కేంద్ర హెూంశాఖ నా పూర్వజన్మ సుక్రుతం. ఈ పదవి బాధ్యతగా భావిస్తానన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం అత్యధిక నిధులు నేనే తీసుకొచ్చిన. ఎంపీగా రోడ్ల కోసమే రూ.5 వేల కోట్లు తీసుకొచ్చిన. గత ప్రభుత్వం సహకరించి ఉంటే అత్యధిక నిధులు తీసుకొచ్చే వాడిని. ఇప్పుడు కేంద్ర మంత్రిగా రాబోయే ఐదేళ్లపాటు అధిక నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ఉంటూ ఏదో ఒకటి సాధించి తీరుతా. కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా. నేను ఉన్నా లేకున్నా మంచి పనులు చేస్తా. వందేళ్లు బతకాలని కోరుకోవడం లేదు. బతికినన్నాళ్లు ధైర్యంగా, నిజాయితీగా ఉండి పోరాడతా. పనిచేస్తా. ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా పని చేస్తానన్నారు. నాకు గతంలో గుండెపోటు వచ్చి ఆసుపత్రిలో చేరితే డాక్టర్లు షాక్ ఇచ్చినా కదలిక లేకపోవడంతో చనిపోయానని చెప్పారు. 14సార్లు కరెంటు షాక్ లిచ్చారు. నేను అమ్మవారి భక్తుడిని. ఆ అమ్మవారి క్రుపవల్ల నాకు మళ్లీ పునర్జన్మ లభించింది. ఈ పునర్జన్మను సార్ధకం చేసుకునే విధంగా పనిచేస్తా. దయచేసి తప్పుడు ప్రచారాలు నమ్మకండని. వాస్తవాలను గ్రహించండన్నారు. ఒకే పార్టీ, ఒకే సిద్దాంతాన్ని నమ్ముకుని పనిచేస్తున్న. నిజాయితీగా పనిచేస్తున్న నాకు మద్దతివ్వండి. ధర్మం కోసం పనిచేసే నాకు మున్నూరుకాపులంతా మద్దతివ్వాలి. ధర్మం కోసం కాపులంతా ఏకమవుతారనే సంకేతాలను ఇతర కులాలకు పంపేలా మద్దతివ్వాలని కోరుతున్నా అన్నారు. భారతీయుడిగా పుట్టడం అద్రుష్టం... హిందువుగా పుట్టడం పూర్వజన్మ సుక్రుతం... ఇంత గొప్ప హిందూ మతంలో పుట్టిన మనమంతా ధర్మం కోసం పనిచేయాలని కోరుతున్నా. పేద ధనిక అనే తేడా లేకుండా అమ్మవారిని దర్శించుకోవాలనే లక్ష్యంతో మహాశక్తి ఆలయాన్ని నిర్మించి హుండీలు లేకుండా అందరికీ దర్శనం లభించేలా పుణ్యం నాకే దక్కింది అన్నారు. నేను ఎక్కడున్నా, ఎంత ఎత్తుకుపోయినా నేను మీ బండి సంజయ్ నే. నేను ఎన్నటికీ మీకు చెడ్డపేరు తేను. మీరు గర్వంగా కాలర్ ఎత్తుకునేలా పనిచేస్తానని అన్నారు. పేదల కోసం, ధర్మం కోసం, సమాజం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘాల నాయకులతో సహా ప్రజలు పాల్గొన్నారు.

# ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన ఇంగిలే రామారావు

**జమ్మికుంట,జూలై14( ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఐత ప్రకాష్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన యూవ్ టీవీ అధినేత

**జమ్మికుంట, జూలై 14 (ప్రజా జ్యోతి) :**





వీణవంక మండల కేంద్రానికి చెందిన యూవ్ టీవీ అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు..ఇటీవల మృతిచెందిన వారు రాయిశెట్టి భూధమ్మ,కొండ్రా కాంతామ్మ, గెల్లు ప్రదీప్, అయిత రాజమణి, దాసారపు కనకమ్మ, మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ షాకీల్ ల కుటుంబాలను యూవ్ టీవీ అధినేత సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి రెడ్డి, అమృత ప్రభాకర్,సమిడల్ల ప్రకాష్, మంతెన శ్రీధర్, దసారపు లోకేష్,చెందు,అశోక్, వోరం అఖిల్, తాళ్లపెల్లి కుమారస్వామి, పాస్తం కుమార్, సిరిగిరి శేఖర్, కోరే రాకేష్, మహంకల్లి రాజు, హరీష్, ధన్ రాజ్, తోట్ల రాకేష్, మధు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలను చూపిస్తున్న కంది పప్పు ధరలు

## పేద వారి ఇంట్లో ఉడకనంటున్న కందిపప్పు

**శంకరపట్నం, జూలై 14 (ప్రజా జ్యోతి)**

పేద కుటుంబాలకు మధ్యతరగతి కుటుంబాలకు,పప్పుల ధరలు సామాన్యులను కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. రిటైల్ మార్కెట్లో గతనెల రూ.150-160గా ఉన్న కేజీ కందిపప్పు ఇప్పుడు ఏకంగా రూ.180-200 పలుకు తోంది. సూపర్ మార్కెట్లో రూ.220 వరకు విక్రయిస్తున్నారు. మినప్పప్పు కేజీ రూ. 90-120 ఉండగా ప్రస్తుతం రూ.140-160కి పెరిగింది. పెసర పప్పు కేజీ రూ.100 నుంచి రూ.120కి చేరింది. గతేడాది వర్షాభావం వల్ల ఈసారి ఉత్పత్తి 40% తగ్గిందని, అందుకే రేట్లు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.



# విభజన రాజకీయాలకు కాలం చెల్లింది

## ఎల్ఐసి యూనియన్ మహాసభలలో జోనల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్లి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**






దేశాన్ని ప్రజల్ని మతం ప్రాతిపదికగా విభజించి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలన్న నీచమైన రాజకీయాలు ఇక ఎంత మాత్రం చెల్లవని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్ అన్నారు.ఎల్ఐసి లోని అతిపెద్ద యూనియన్ అయినటువంటి (ఏఐఐఈఏ) యొక్క కరీంనగర్ డివిజన్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వారి 28వ మహాసభలను ఈరోజు స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఆయన ఆరంభించి ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశంలో, ఆ మాటకొస్తే ప్రపంచంలోనే ఎన్నికలను ఇంత అట్టడుగు స్థాయికి దిగజారేలా ఒక ప్రధానమంత్రి ప్రజలను ఆకర్షించడానికి మతాన్ని ఒక కీలకమైన అంశంగా తన ఉపన్యాసాలలో ప్రస్తావిస్తూ ప్రజల్ని అవమానపరిచేలా కించపరిచేలా వ్యవహరించడం దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా వివాదాస్పదమైంది. అయినప్పటికీ చైతన్యవంతమైన ప్రజలు ఏ విభజన రాజకీయాలకు తావివ్వకుండా 400 సీట్లను ఆశించిన బిజెపికి భంగపాటు కలిగించే విధంగా 240 సీట్లకు పరిమితం చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది ఒక గొప్ప మార్పుకు సంకేతంగా భావించాలి, అలాగే ఒక బలమైన ప్రతిపక్షం ఆధ్వర్యంలో రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి రక్షణ కలుగుతుందనే నమ్మకం బలపడిందన్నారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వానికి పరిమితమైన మెజారిటీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఇన్సూరెన్స్ లో సంస్కరణలు తీసుకొస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ ద్వారా తీసుకొచ్చే మార్పులన్నీ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసిని నిర్వీర్యం చేస్తూ ఏమాత్రం ప్రజల సంక్షేమం పట్టని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయి. ప్రభుత్వ తోడ్పాటు లేకపోయినప్పటికీ జూన్ తో ముగిసిన త్రైమాసికానికి ఎల్ఐసి అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ మార్కెట్ లీడర్ గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ప్రజల విశ్వాసాన్ని మద్దతును కాపాడుకుంటూ ప్రభుత్వ కుట్రల నుంచి ఎల్ఐసిని రక్షించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడానికి 74 సంవత్సరాలుగా కృషి చేస్తున్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడం ద్వారా ఇది సాధించవచ్చని ఆయన తెలియజేశారు. కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు జి రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అతిథులుగా యూనియన్ జోనల్ అధ్యక్షులు కామ్రేడ్ పి సతీష్, సంయుక్త కార్యదర్శి జి తిరుపతయ్య, కోశాధికారి శ్రీనివాసన్, సికింద్రాబాద్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి రఘు హాజరయ్యారు.ప్రత్యేక అతిథులుగా ఎల్ఐసి క్లాస్ 1 అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ సత్యనారాయణ,ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్స్ సంఘం నాయకులు వాసుదేవ రెడ్డి, ఏజెంట్ సంఘం నాయకులు గట్టు రాజయ్య, రైతు సంఘం నాయకులు వాసుదేవ రెడ్డి , సి ఐ టి యు నాయకులు రమేష్, బ్యాంక్ అధికారుల సంఘం నాయకులు దామోదర్, ఎల్ఐసి ఓబిసి సంఘం నాయకులు సత్తయ్య, ఎల్ఐసి వాలిక్ సంఘ నాయకులు బుచ్చయ్య, ఎల్ఐసి పెన్షనర్ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతం శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వ కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల వ్యాప్తంగా 13 ఎల్ఐసి బ్రాంచ్ ల నుండి నాయకులు, సుమారు 200 మంది సభ్యులు పాల్గొన్నారు. **నూతన కార్యవర్గం ఎన్నిక ఐసిఈయు కరీంనగర్ డివిజన్ నూతన కార్యవర్గంగా ఈ కిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు:** ఏ రామ్మోహన్ రావు అధ్యక్షుడు, డి సూర్యకళ ఉపాధ్యక్షురాలు, వి వామన్ రావు ప్రధాన కార్యదర్శి, పి బసవేశ్వర్ సి అనుపమ ఆర్ రాజేశం సంయుక్త కార్యదర్శులుగా, యం శ్రీలత కోశాధికారి.పదవీ విరమణ పొందిన ప్రస్తుత అధ్యక్షుడు కామ్రేడ్ రవీంద్రనాథ్ ను ఈ సందర్భంగా జోనల్ నాయకత్వం డివిజనల్ నాయకత్వం మరియు అన్ని శాఖల నాయకులు సభ్యులు ఘనంగా సత్కరించారు.

# విద్యార్థినులను పరామర్శించిన అదనపు కలెక్టర్

## మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశం

**నిజామాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) బ్యూరో :**





నిజామాబాద్ నగర శివారులోని దాస్ నగర్ వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కస్తూర్బా పాఠశాల విద్యార్థినులను అదనపు కలెక్టర్ అంకిత్ పరామర్శించారు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు ఈశ్వరి(11), గౌతమి (13) లను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపగా, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. న్యాయం జరిగేలా చూస్తామని బాధిత కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం అదనపు కలెక్టర్ సంఘటన స్థలాన్ని సైతం సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలని పోలీసు అధికారులకు సూచించారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

## ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు హితవు

**నిజామాబాద్, జూలై 14 ప్రజా జ్యోతి (బ్యూరో) :**





బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన ఉచిత డయాలసిస్ సేవల విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ప్రారంభించారు. డయాలసిస్ విభాగం ద్వారా రోగులకు అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఇరవై మంది వరకు డయాసిస్ సేవలు వినియోగించుకోవచ్చని వైద్యులు తెలిపారు. చుట్టుపక్క మండలాల నుండి డయాలసిస్ పేషంట్లు ఇక్కడికి వస్తారని, ఏకకాలంలో ఏడుగురు చొప్పున రోగులకు డయాలసిస్ చేయవచ్చని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ ప్లాంట్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ సందర్శించి, స్థానికంగా గల సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. వైద్యుల కొరత ఉన్నట్లయితే కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ కె.గంగాధర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఆర్.ఎం.ఓ డాక్టర్ అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నిజామాబాద్,జులై 14 ప్రజా జ్యోతి (బ్యూరో):**

నగరంలోని శ్రీ విశ్వశాంతి హైస్కూల్ లో 2001-2002 సంవత్సరం లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బర్ధిపూర్ శివారులోని హోటల్ కృష్ణ లో ఘనంగా నిర్వహించారు. 22 సంవత్సరాల తరువాత విద్యార్థులు ఒకే వేదికపైకి రావడం తో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఉద్యోగం, వ్యాపార విషయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నప్పుడు తరగతి గదుల్లో చేసిన అల్లరి, చిలిపి చేష్టలను గుర్తుచేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. అంతకుముందు పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్, తోటి విద్యార్థుల మృతికి నివాళులర్పించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు, పాఠశాల కరస్పాండెంట్ రోజారాణిని శాలువా, మెమెంటో తో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమ్రిష్, వనమాల భాస్కర్, ఫణిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, రాంచందర్, రాజ్ కుమార్, అనిల్, సుమారు 100 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

